# एनटीपीसी - रामगुंडम / NTPC - Ramagundam

अखबार का नाम / Newspaper Name: MANA TELANGANA

प्रकाशन दिनांक / Publication Date: 08-08-16 संस्करण / Edition: Karimnagar श्रेणी / Category:






తెలంగాణ రాష్ట్రం చాలా చిన్నది. తెలంగాణ ప్రజల కలలను తెలంగాణ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందన్న నమ్మకం తనకుందని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు. మెదక్ జిల్లా గజ్వేల్ మండలం కోమటిబండ వద్ద ఆదివారం మిషన్ భగీరథ పైలాన్, శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం నల్లా నీటిని ప్రారంభించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టును కూడా రిమోట్ ద్వారా ప్రారంభించారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ పనులకు శంకుస్థాపన, రామగుండం ఫర్టిలైజర్ కర్మాగారం పునఃప్రారంభం, రామగుండం ఎన్‌టిపిసి థర్మల్ పవర్ ప్రాజెక్టు, వరంగల్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ శంకుస్థాపన చేశారు. రాష్ట్రం ఏర్పాటైన అనతి కాలంలోనే రాష్ట్ర అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. ఈనాటి కార్యక్రమం పంచ శక్తుల ఆవిష్కారంగా దర్శనమిస్తుందని చెప్పారు. కేంద్రం, తెలంగాణ రాష్ట్రం కలిసి ఐదు ప్రాజెక్టులు ప్రారంభించడం సహకార సమాఖ్య వ్యవస్థకు నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వాలు పరస్పర అవగాహనతో పనిచేస్తున్నాయని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతిపెద్ద పన్ను సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఎరువులు, నీళ్లు, విద్యుత్ విషయంలో కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. కెసిఆర్ సిఎం అయిన తర్వాత తనను అనేక సార్లు కలిశారని, ఆయన కలిసిన ప్రతీసారి తెలంగాణ అభివృద్ధి పైనే మాట్లాడావారన్నారు..

# एनटीपीसी - रामगुंडम / NTPC - Ramagundam

अखबार का नाम / Newspaper Name: SURYA

प्रकाशन दिनांक / Publication Date: 08.08.16 संस्करण / Edition: Karimnagar श्रेणी / Category:

# తెలంగాణ విద్యుత్‌ప్లాంట్, ఆర్ఎఫ్‌సీఎల్‌కు శంఖుస్థాపన చేసిన ప్రధాని

Surya

## ప్లాంట్ ఆవరణలో గణపతిహోమం నిర్వహించిన ఎన్టీపీసీ అధికారులు




శంఖుస్థాపన చేస్తున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి కేసీఆర్

గోదావరిఖని, మేజర్‌న్యూస్:

ఎన్టీపీసి యాజమాన్యం ఇక్కడ నిర్మిస్తున్న తెలంగాణ విద్యుత్ ప్లాంట్, రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) పేరిట నిర్మిస్తున్న అధునాతన ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆదివారం దేశ ప్రధాని నరేంద్రమోదీ గజ్వేల్ నుంచి రిమోట్‌కంట్రోల్ ద్వారా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణలో 4వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు ఎన్టీపీసి ముందుకు వచ్చింది. దీంతో స్టేజ్-1లో భాగంగా 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్‌లను తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పేరిట ఇక్కడి ఎన్టీపీసి ప్రాజెక్టు సమీపంలోనే నిర్మిస్తున్నారు. 2020 జనవరి-జులైలోపు ఈ యూనిట్లను విద్యుత్ ఉత్పత్తి దశలోకి తీసుకవచ్చేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

2 లో



గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

अखबार का नाम / Newspaper Name NAMASTHE TELANGANA

प्रकाशन दिनांक / Publication Date 08-08-16 संस्करण / Edition ........ श्रेणी / Category ........




మూడు ప్రాజెక్టుల శిలాఫలకాలు

# 'తీన్'మార్'

- ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా జిల్లాలో మూడు ప్రాజెక్టులకు శంకుస్థాపన
- తెలంగాణ విద్యుత్ కేంద్రం, ఆర్ఎఫ్‌సీఎల్, 'కొత్తపల్లి-మనోహరాబాద్'కు గజ్వేల్ వేదికగా అంకురార్పణ
- రూ.17,910 కోట్లతో పనులు
- వేగంగా పూర్తవుతాయంటున్న నిపుణులు
- జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు
- సంతోషంగా ఉంది : ఎంపీ వినోద్‌కుమార్
- హర్షణీయం : ఎంపీ బాల్కసుమన్

CARE
COLLEGE OF PHARMACY
WARANGAL. Estd:2004
EAMCET CODE: CARE
COURSES: Pharm.D, B.Pharm & M.Pharm.
100% Placement Assistance.
FEW MANAGEMENT SEATS AVAILABLE.
Contact: 9866503925 9490109074



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చిత్రంలో సీఎం కేసీఆర్, గవర్నర్ నరసింహన్, కేంద్ర మంత్రులు

**జిల్లాలో** ఏకంగా మూడు కలల ప్రాజెక్టులకు అట్టహాసంగా అంకురార్పణ జరిగింది. 'కొత్తపల్లి-మనోహరాబాద్' రైలు మార్గానికి, రామగుండంలో గ్యాస్ ఆధారిత ఎరువుల ఫ్యాక్టరీకి, ఎన్టీపీసీలో తెలంగాణ విద్యుత్ కేంద్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల హర్షధ్వానాల మధ్య ఆదివారం మెదక్ జిల్లా గజ్వేల్ వేదికగా ఆన్‌లైన్‌లో రిమోట్ ద్వారా శంకుస్థాపన చేయగా, జిల్లాలో సంబరం అంబరాన్నంటింది. రూ.17,910 కోట్లతో చేపట్టే ఈ పనులు పరుగులు పెట్టే అవకాశాలుండగా, వేలాదిమంది జిల్లావాసులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తేతెలంగాణ

.. 14లో